

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 116 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 3 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/- | శనివారం 30 నవంబర్ 2024

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole



GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA


## బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు

### .. ప్రపంచవ్యాప్త ప్రార్థనలకు పిలుపునిచ్చిన ఇస్కాన్



నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): బంగ్లాదేశ్లో హిందువులు, మైనారిటీలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా పలు సంఘాలు నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే.

2లో

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### .. 'ఫెయింజల్' తుపానుపై చంద్రబాబు సమీక్ష



అమరావతి, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): 'ఫెయింజల్' తుపాను పై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు.

2లో

## మీ అనుమానాలు వింటాం.. వచ్చి చెప్పండి

### :కాంగ్రెస్ కు ఈసీ పిలుపు



దిల్లీ, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఈసీ స్పందించింది.

2లో

# నేమకల్లులో పింఛన్ల పంపిణీ

## .. పాల్గొన్న సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించారు.
బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేమకల్లు, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో నేమకల్లు వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## తిరుమలలో వర్షం..




తిరుమల,నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): పెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది.
తిరుమలలో నిన్న రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. మరోవైపు దట్టంగా కమ్మేసిన మంచు, పెరిగిన చలి కారణంగా.. భక్తులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తితిదే సూచించింది. పాపవినాశనం, శ్రీవారి పాదాలు మార్గాలు తాత్కాలికంగా మూసివేశారు. వృక్షాలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో తితిదే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

# రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం

## .. సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర పోస్టు

సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు చేశారు.



హైదరాబాద్,నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు చేశారు. నేడు రైతుపండగ ముగింపు సభ కోసం మహబూబ్ నగర్ రానున్నట్లు చెప్పారు."ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు.. పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు పోలింగ్ బూత్కు వెళ్లి "మార్పు" కోసం ఓటేశాడు. ఆ ఓటు అభయహస్తమై రైతన్న చరిత్రను తిరగరాసింది. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ.. రూ.7,625 కోట్ల రైతు భరోసా.. ధాన్యానికి క్వింటాల్కు రూ.500 బోనస్.. రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్.. రూ.1433 కోట్ల రైతు బీమా.. రూ.95 కోట్ల పంట నష్ట పరిహారం.. రూ.10,547 కోట్ల ధాన్యం కొనుగోళు.. ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం. ఇది నంబర్ కాదు.. రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం. ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి రైతు పండగలో పాలు పంచుకోవడానికి ఉమ్మడి పాలమూరుకు వస్తున్నా" అని రేవంత్రెడ్డి పోస్టు చేశారు.

## కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదు:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురుకుల బాట అనే కార్యక్రమం చేపట్టారని భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



హైదరాబాద్, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురుకుల బాట అనే కార్యక్రమం చేపట్టారని భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ తెలిపారు. గురుకుల విద్యార్థులుఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గురుకుల బాట అని చెప్పగానే కాంగ్రెస్కు భయం పుట్టింది. మంత్రి కొండా సురేఖ శుక్రవారం నాపై ఆరోపణలు చేశారు. నేను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని చెప్పారు. తెలంగాణప్రజలు గతంలోనేకొండా సురేఖను తిరస్కరించారు.మహిళలపై ఆమె చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు చెప్పింది. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న నాకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చింది. ఏడేళ్ల సర్వీస్ ను వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చా. నాపై ఆరోపణలుంటే బయటపెట్టండి. వాటికి ఆధారాలుంటే సీబీఐ విచారణకు ఇవ్వండి" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## వయనాడ్ ప్రజలారా..

### మీ తరపున పోరాడుతూనే ఉంటా:రాహుల్

వయనాడ్ ప్రజలకు ఎంతో చేయాలని ఆశగా ఉన్నప్పటికీ.. అధికారంలో లేకపోవడం వల్ల అంత-స్థాయిలో సాధ్యం కాకపోవచ్చని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.



కొయ్యేడ్ , నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): వయనాడ్ ప్రజలకు ఎంతో చేయాలని ఆశగా ఉన్నప్పటికీ.. అధికారంలో లేకపోవడం వల్ల అంతస్థాయిలో సాధ్యం కాకపోవచ్చని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కానీ, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు. పారిశ్రామిక వేత్త అదానీపై అమెరికా ప్రభుత్వం అభియోగాలు మోపినప్పటికీ.. ప్రధాని మోదీ మాత్రం ఆయన్ని ప్రత్యేకంగా చూస్తున్నారని విమర్శించారు. ఇటీవల కేరళలోని వయనాడ్ లోక్సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో ఆయన సోదరి ప్రియాంక గాంధీ విజయాన్ని పురస్కరించుకొని కొయ్యేడ్లో నిర్వహించిన బహిరంగ సభకు ఆమెతో కలిసి రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వయనాడ్ ప్రజలపై ప్రధాని మోదీ వివక్ష చూపుతున్నారని విమర్శించారు.

## జగన్ ఏపీకి ఏం చేశారని శాలువా కప్పాలి? : మంత్రి గొట్టిపాటి

వైకాపా అధినేత జగన్ ఏపీకి ఏం చేశారని శాలువా కప్పాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమాం



అమరావతి,నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): వైకాపా అధినేత జగన్ ఏపీకి ఏం చేశారని శాలువా కప్పాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యంచేసి తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచినందుకు, ఐదేళ్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనంచేసినందుకు శాలువా కప్పాలా అని ప్రశ్నించారు. దేశంలోనే అవినీతి సామ్రాట్ అని జగన్ కు సన్మానం చేయాలా? అంటూ విమర్శించారు. విద్యుత్ వ్యవస్థలను రూ. లక్ష కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేశారని మంత్రి దుయ్యబట్టారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. జగన్ అవినీతి ఆనాడు రాష్ట్రం దాటితే.. ఇప్పుడు దేశం దాటిందన్నారు. రాష్ట్రంపరువు తీయడమే కాకుండా గొప్పలకు పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తప్పులనుకప్పిపుచ్చుకొని అవినీతిని కూడా గొప్పగా చెప్పుకోవడం జగన్కే సాధ్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.ఏపీలో తుపాన్ ప్రభావంతో వర్ష సూచన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల అధికారులతోమంత్రిటెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీవర్షం, ఈదురుగాలులతో విద్యుత్ స్తంభాలు ఒరిగే ప్రమాదం ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యపై ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అవాంతరాలుఏర్పడితే తక్షణం పునరుద్ధరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ఏఈఈ అక్రమాస్తులు రూ.150కోట్లు పైనే.. కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.



హైదరాబాద్,నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఉదయం 6గంటల నుంచి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. నిఖేశ్ బంధువులతో పాటు సన్నిహితులు ఇళ్లలో కలిపి మొత్తం 30 ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో ఫాంహౌస్లతో పాటు భారీగా వ్యవసాయ భూములు, భవనాలు ఉన్నట్టు గుర్తించారు. కేజీల కొద్దీ బంగారం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు గుర్తించిన ఏఈఈ ఆస్తులు మార్కెట్ విలువ ప్రకారం... దాదాపు రూ.150 కోట్లకు పైనే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## మరోసారి పెద్దపులి దాడి.. తీవ్రంగా గాయపడ్డ రైతు

కుమురం భీం జిల్లాలో పులి దాడిలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన మరవక ముందే.. మరో వ్యక్తిపై దాడి చోటు చేసుకుంది.



సిర్పూర్.టి, ఎదులాపురం, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): కుమురం భీం జిల్లాలో పులి దాడిలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయిన ఘటన మరవక ముందే.. మరో వ్యక్తిపై దాడి చోటు చేసుకుంది. పొలంలో పనిచేస్తున్న రైతుపై పులి దాడి చేసింది. స్థానికుల కేకలతో అది పారిపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రైతు సురేశ్ను ఆస్పత్రికి తరలించారు. సిర్పూర్ టి మండలం దుబ్బగూడలో ఈ ఘటన చోటు చేసుకుంది. పులి వరుస దాడులతో ఆ ప్రాంతంలోని ప్రజలు భయంతో వణికిపోతున్నారు.శుక్రవారం కాగజ్నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మి (21) నజ్రుల్నగర్ గ్రామ శివారులోని చేనులోకి పత్తి ఏరేందుకు వెళ్లగా పులి దాడి చేసి నోటకరచుకుని వెళ్లింది. ఆస్పత్రికి తరలిస్తుండగా ఆమె మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ ఘటనల నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి జాడ కోసం చర్యలను ముమ్మరం చేశారు. డ్రోన్ సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## రాష్ట్రంలో అత్యుత్తమ ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చాం : శ్రీధర్ బాబు

బలహీనవర్గాల పారిశ్రామికవేత్తల కోసం బిక్కి ఏర్పాటు అభినందనీయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



హైదరాబాద్, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): బలహీన వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తల కోసం బిక్కి ఏర్పాటు అభినందనీయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బ్యాక్వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో టీహబ్లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు. "మా ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోంది. అత్యుత్తమ ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకొచ్చాం. విధానాలను ఆచరణలో పెట్టడమే పెద్ద సవాల్. సమ్మిళిత అభివృద్ధి కోసమే మా ప్రభుత్వం కృషి చేస్తోంది. 50 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభాకు అనుగుణంగా కార్యక్రమాలుండాలేనేది ప్రభుత్వ అభిమతం. ఉపాధి కులాలవారీగా అందాలనే ఉద్దేశంతో కులగణన చేస్తున్నాం. ఎన్ని సవాళ్లు వచ్చినా అధిగమిస్తున్నాం.సవరణ అవసరం అయితే చట్టాల మార్పు కోసం కేంద్రం సాయం తీసుకుంటాం. బిక్కి ప్రతిపాదనలకు అనుగుణంగా పారిశ్రామిక విధానాల్లో మార్పులు తీసుకొస్తాం. బ్యాంకుల నుంచి రుణాలు, ప్రభుత్వ శాఖల నుంచి ఎలాంటి సమస్యలు రాకుండా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం. వెనుకబడిన వర్గాల పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తాం. ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లోనూ పరిశ్రమలు విస్తరించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం" అని మంత్రి వివరించారు.

## ఇంట్లో జనన, మరణాలు సంభవిస్తే మందిరంలోకి రావొద్దు

అయోధ్య రామాలయ పూజారుల్లో ఎవరి కుటుంబంలోనైనాజనన, మరణాలు సంభవించినప్పుడు మలినపడిపోయిన ఆ పూజారి రామ మందిరంలోకి ప్రవేశించడం పూర్తిగా నిషిద్ధమని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా ప్రకటించారు.

అయోధ్య , నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): అయోధ్య రామాలయ పూజారుల్లో ఎవరి కుటుంబంలోనైనా జనన, మరణాలు సంభవించినప్పుడు మలినపడిపోయిన ఆ పూజారి రామ మందిరంలోకి ప్రవేశించడం పూర్తిగా నిషిద్ధమని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా ప్రకటించారు. ఆరు నెలల శిక్షణను పూర్తి చేసుకున్న పూజారులు త్వ-రలో విధుల్లోకి చేరుతున్న సందర్భంగా వారు పాటించాల్సిన విధి నిషేధాలను ఆయన శుక్రవారంనాడు వెల్లడించారు. పూజారులుగా కొత్తగా నియుక్తులైన వారు తమ కమిటీ నిర్ణయించిన మార్గనిర్దేశకాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. అయోధ్య రామాలయంలో పనిచేసే పూజారులు నడుము నుంచి కింది భాగంలో "అచలం", పై భాగంలో "చౌబంది" ధరించాల్సి ఉంటుందన్నారు. చలికాలంలో కాషాయ రంగులో ఉన్ని దుస్తులు ధరించవచ్చన్నారు. పూజా సమయాల్లో మొబైల్ ఫోన్, ముఖ్యంగా ఆండ్రాయిడ్ ఫోన్ కలిగి వుండటం నిషిద్ధమన్నారు. అయితే అవసరమైనప్పుడు బేసిక్ ఫోన్ వాడుకోవచ్చన్నారు.

# తిరుమల కొండపై రాజకీయ ప్రసంగాలపై నిషేధం

**శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది.**



తిరుమల, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): శ్రీవారి ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలలో రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధించాలని తితిదే నిర్ణయించింది. గత కొంతకాలంగా కొందరు రాజకీయ నాయకులు దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. దీంతో తిర-ుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలుగుతోంది.ఈ నేపథ్యంలో రాజకీయ ప్రసంగాలను నిషేధించాలని తితిదే బోర్డు ఇటీవల తీర్మానించింది. దీన్ని తాజాగా అమలులోకి తీసుకువచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎన్ఫోర్స్ మెంట్ పై ప్రత్యేక దృష్టి

**గడిచిన 24 గంటలలో ఎన్ఫోర్స్ మెంట్ పై వివరాలు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణ రోడ్డు ప్రమాదాలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్నా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు**

**నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్**



నంద్యాల క్రైం, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ శివారు ప్రాంతాలలో, గ్రామాలలో వల్నరబుల్ ఏరియాలలో గడిచిన 24 గంటలలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో, ప్రతి సబ్ డివిజన్ నందు గల డ్రోన్ కెమెరాల సహా-యంతో అసాంఘిక శక్తులకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కట్టడి చేయడానికి తీసుకున్న ఎన్ఫోర్స్మెంట్, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 543 మందిని గుర్తించి 2,52,495 రూపాయలను జరిమానా విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపే 21 మందిని గుర్తించి 21 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 66 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 51 కేసులు నమోదు చేసి 4290 రూపాయలు జరిమాన విధించడం జరిగింది. ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది.ఈ దాడులలో డోన్ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో పోలీసు అధికారులకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసు నమోదు చెయ్యడంతోపాటు 17 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం రూ.1,48,200 రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్ నందికొట్కూర్ టౌన్ స్టేషన్ పరిదిలో మట్కా ఆడుచున్న వారిని కనిపెట్టి వారిపై 03 కేసులు నమోదు చేయి ముగ్గురిని అరెస్ట్ చెయ్యడంతోపాటు తదుపరిచర్య నిమిత్తం 3250 రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పేదకు ఇచ్చే బియ్యాన్ని పక్కదారిన ఎక్కువ దరకు అమ్ముకోవడ్డనికి ఆటోలో తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు డోన్ టౌన్ పోలీసు అధికారులు దాడి చేసి పట్టుకొని కేసు నమోదు చేసి 11 బియ్యం బస్తాలను ఒక ఆటోను తదుపరి చర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది

# కోవెలకుంట్లలో మెకానిక్ పై ఎక్కిన ఆర్టీసీబస్సుఅక్కడికక్కడే మృతి చెందిన మెకానిక్



నంద్యాల క్రైం, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా పరిధిలోని కోవెలకుంట్లలో శనివారం విషాద ఘటన చోటు చేసుకుంది. ఆర్టీసి అద్దె బస్సులో ప్రైవేట్ మెకానిక్ చిన్న వెంకట రమణారావు (గణపతి) బస్సుకు మరమ్మత్తులు చేస్తుండగా ఈ క్రమంలో డ్రైవర్ చూసుకోకుండా బస్సును ముందుకు తరలించడంతో బస్సు చక్రాలు మెకానిక్ తలపై నుంచి వెళ్లాయి. రమణారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## ..'ఫెయింజల్' తుపానుపై చంద్రబాబు సమీక్ష

**'ఫెయింజల్' తుపాను పై ఏపీ సీఎం చంద్రబాబుసమీక్ష చేపట్టారు.**



అమరావతి, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): 'ఫెయింజల్' తుపాను పై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్నానికి తుపానుగామారినట్లు భారత వాతావరణశాఖ పేర్కొంది. దీనికి ఫెయింజల్గా నామకరణం చేశారు. ఇదిపశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్నానికి కారైకాల్ (పుదుచ్చేరి), మహాబలిపురం(తమిళనాడు) మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్నిప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపానుహెచ్చరికల కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు.

# బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు

## .. ప్రపంచవ్యాప్త ప్రార్థనలకు పిలుపునిచ్చిన ఇస్కాన్

**బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో వారి భద్రత కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రార్థనలు చేయాలని ఇస్కాన్ పిలుపునిచ్చింది.**




నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): బంగ్లాదేశ్లో హిందువులు, మైనారిటీలపై జరుగుతోన్న దాడులకు వ్యతిరేకంగా పలు సంఘాలు నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. కాగా బంగ్లాలోని హిందువుల భద్రత కోసం డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రార్థనలు చేపట్టనున్నట్లు ఇస్కాన్ వెల్లడించింది."150కి పైగా దేశాలు, వాటిలోని లెక్కలేనన్ని నగరాల్లో ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ ఇస్కాన్ భక్తులు ఈ ఆదివారం (డిసెంబర్ 1) బంగ్లాదేశ్ మైనారిటీలు, హిందువుల భద్రత, రక్షణ కోసం ప్రార్థనలు చేయడానికి ఏకం కానున్నారు. మీరు కూడా స్థానిక ఇస్కాన్ ఆలయంలో జరిగే సమ్మేళనంలో పాల్గొనండి" అని ఇస్కాన్ కోల్కతా ప్రతినిధి రాధారామన్ దాస్ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు.శుక్రవారం.. బంగ్లాదేశ్లోని చాటోగ్రామ్లో కొందరు ఆందోళనకారులు హిందూ వ్యతిరేక నినాదాలు చేస్తూ మూడు హిందూ దేవాలయాలపై దాడికి పాల్పడ్డారు. వందల మంది నిరసనకారులు ఆలయాల పైకి రాళ్లు, ఇటుకలు రువ్వి దేవాలయాలను ధ్వంసం చేయడానికి యత్నించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై భారత్ స్పందిస్తూ దేశంలోని అల్పసంఖ్యాకులను రక్షిస్తామని తాత్కాలిక ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసింది. మైనారిటీలు సహా పౌరుల ప్రాణాలను, స్వేచ్ఛను కాపాడే బాధ్యత ఢాకాదేనని పేర్కొంది.బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. ఈ నిరసనల్లో ఓ న్యాయవాది మరణించడంతో ఇస్కాన్ ను నిషేధించాలని ఓ న్యాయవాది వేసిన పిటిషన్ ను బంగ్లాదేశ్లోని ఢాకా హైకోర్టు కొట్టివేసింది. అయితే, దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్కు ఆదేశాలు ఇచ్చినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈనేపథ్యంలో ప్రపంచవ్యాప్త ప్రార్థనలకు ఇస్కాన్ పిలుపునివ్వడం ప్రాముఖ్యత సంతరించుకుంది.

# మీ అనుమానాలు వింటాం

## ..వచ్చి చెప్పండి కాంగ్రెస్ కు ఈసీ పిలుపు

**మహారాష్ట్ర ఎన్నికల ప్రక్రియలో భాగంగా వచ్చిన అనుమానాలను నేరుగా వచ్చి చెప్పండని కాంగ్రెస్పార్టీని ఈసీ ఆహ్వానించింది.**

దిల్లీ, నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఈసీ స్పందించింది. ఆ అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు డిసెంబరు 3న కాంగ్రెస్ ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది."ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి. వారి చట్టపరమైన ఆందోళనలను మేం పరిశీలిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇస్తాం" అంటూ హస్తం పార్టీ బృందాన్ని ఈసీ ఆహ్వానించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. వ్యక్తిగతంగా హాజరై తమ అనుమానాలు తెలియజేస్తామని కోరింది. ఈక్రమంలోనే ఈసీ



నుంచి పిలుపు వచ్చింది.విదేశాంగ శాఖ చెప్పింది కరెక్టే: కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు ఇటీవల వెల్లడైన మహా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి భారీ విజయాన్ని సాధించింది. భాజపా 132 సీట్లు సొంతం చేసుకోగా.. శిందే శివసేనకు 57, అజిత్ పవార్ ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. విపక్ష మహావికాస్ అఘాడీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. కాంగ్రెస్కు కేవలం 16 సీట్లు దక్కగా.. శివసేన(యూబీటీ) 20, ఎన్సీపీ(ఎస్పీ) 10 స్థానాలు సొంతం చేసుకుంది.

# పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి

**మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం పట్టణంలోని 29 వ వార్డు లో ఇంటింటికి తిరిగి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు.**



నంద్యాల , నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు . అందులో భాగంగా శనివారం నంద్యాల నియోజకవర్గం లోని 29 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో షాదిక్ నగర నందు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల తరపున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు తో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు అంతేకాకుండా గత వైసిపి ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వానంగా ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు. టీడిపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లలా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , కౌన్సిలర్ శ్రీదేవి , వాకా శివశంకర్ యాదవ్ , గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి , బ్యాంక్ తిమ్మయ్య , చాబోలు ఇలియాజ్ , బద్రిశెట్టి రవికుమార్ , నాగరత్నమ్మ , సాయిరాం , జ్యోతి రాయల్ , వేద సాయి , సంపంగి జయకృష్ణ , మంజుల సుధాకర్ , నరేష్ మరియు సచివాలయ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానం ఈవోగా శ్రీనివాసరావు

**రాష్ట్ర వ్యాప్తంగా 68 మంది ఉప కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీగా ఉన్న ఎం. శ్రీనివాసరావును శ్రీశైలం ఈవోగా నియమించింది.**



శ్రీశైలం , నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 68 మంది ఉప కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీగా ఉన్న ఎం. శ్రీనివాసరావును శ్రీశైలం ఈవోగా నియమించింది. ప్రస్తుతం ఈవోగా పనిచేస్తున్న ఆజాద్ను తప్పించింది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటర్గా ఉప కలెక్టర్ కుమారి సింధు సుబ్రహ్మణ్యంను నియమించింది. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎం. శేషిరెడ్డిని హెచ్ఎన్ఎస్ఎస్-యూనిట్-3 ఉప కలెక్టర్గా, శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్గా బి.కె.వెంకటేశ్వర్లు, కావలిలో ఏపీఎంబీ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న టి.శ్రీనివాసులును కర్నూలు జిల్లా సమగ్రశిక్షా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏసీపీ)గా ప్రభుత్వం నియమించింది. గతంలో హెచ్ఎ-న్ఎస్ఎస్-యూనిట్-3 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేసి సెలవులో ఉన్న కె.మల్లికార్జునుడికి అనంతపురం జిల్లా హెచ్ఎన్ఎస్ఎస్ భూ సేకరణ విభాగం ఉప కలెక్టర్గా పోస్టింగ్ ఇచ్చింది. ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు గతంలో ఎన్నడూ లేనివిధంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ను అడ్మినిస్ట్రేటర్ గా నియమించారు. ఈ నేపథ్యంలో సర్వజన వైద్యశాలకు మంచిరోజులు రానున్నాయని భావిస్తున్నారు.

# పింఛను పంపిణీ చేస్తున్న పురపాలక కమిషనర్

**అర్హులందరికీ పింఛను పంపిణీ చేస్తున్నట్లు పురపాలక కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.**

నంద్యాల , నవంబర్ 30, (రిపబ్లిక్ న్యూస్): అర్హులందరికీ పింఛను పంపిణీ చేస్తున్నట్లు పు-రపాలక కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని సాదిక్ నగర్, ఏకలవ్య నగర్, విద్యానగర్, బొమ్మల సత్రం తదితర ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్దిదారులకు పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, అధికారులు ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేస్తున్నారన్నారు. ఆదివారం ఒకరోజు ముందుగానే 30వ తేదీ పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



# 'ఆర్సీ 16'లో 'మున్నా భయ్యా'

## :బుచ్చిబాబు ప్రకటన

**రామ్ చరణ్ బుచ్చిబాబు కాంబినేషన్ లో ఓ సినిమా పట్టాలెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు భాగమయ్యారు.**



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమాతెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఇటీవల దీని రెగ్యులర్ షూట్ మొదలైంది. విభిన్నమైన కథతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో 'మీర్జాపూర్' సిరీస్ ఫేమ్, బాలీవుడ్ నటుడు దివ్యేందు భాగమయ్యారు. ఈవిషయాన్ని తెలియజేస్తూ శనివారం ఉదయం బుచ్చిబాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. "మా భయ్యా, మీ భయ్యా, మున్నా భయ్యా. వెల్కమ్ దివ్యేందు. లెట్స్ రాక్ ఇట్" అని పేర్కొన్నారు. దీనిపై నెటిజన్లు స్పందించి కంగ్రాట్స్ చెప్పారు. 'మీర్జాపూర్' సిరీస్లో మున్నా భయ్యాగా దివ్యేందు ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే.బుచ్చిబాబు దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'ఉప్పెన'. ఈ సినిమాతో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఆయన తెరకెక్కిస్తోన్న రెండో చిత్రమే 'ఆర్సీ 16'.

రామ్చరణ్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా కోసం దాదాపు రెండేళ్ల నుంచి వర్క్ చేస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. ఇందులో రామ్చరణ్ పాత్ర పవర్ఫుల్ ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక. కన్నడ నటుడు శివ రాజ్కుమార్, జగపతిబాబు ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా షూట్ మైసూర్ ప్రారంభమైంది. తొలి షెడ్యూల్లో రామ్చరణ్పై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ వర్క్ మొదలయ్యాయని.. రెండు పాటలు కూడా పూర్తి చేశానని ఇటీవల రెహమాన్ తెలియజేశారు.

# ఓటీటీలోకి 'అమరన్'

## ..అధికారికంగా ప్రకటించిన నెటిక్స్

**తాజా హిట్ మూవీ 'అమరన్' ఓటీటీలోకి వచ్చేస్తోంది. ఈ విషయాన్ని నెటిక్స్ అధికారికంగా ప్రకటించింది.**



శివ కార్తికేయన్, సాయి పల్లవి నటించిన తాజా చిత్రం 'అమరన్'. దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చి సూపర్ హిట్ను సొంతం చేసుకుంది. ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులంతా ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు పుల్స్టాప్ పెడుతూ ఈ చిత్రం ఓటీటీ విడుదల తేదీని నెటిక్స్ అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 5 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది . తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడిస్తూ ఓ పోస్టర్ విడుదల చేసింది.

# ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా

## :రాజేంద్రప్రసాద్

**కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటుడు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అవకాశాల్లేక తాను ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని అన్నారు.**



కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటుడు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అవకాశాల్లేక తాను ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ పాడ్కాస్ట్లో తెలిపారు. చేతిలో డబ్బుల్లేక దాదాపు మూడు నెలలు అన్నం తినలేదన్నారు."మా నాన్న స్కూల్ టీచర్. చాలా కఠినంగా ఉండేవారు. ఇంజినీరింగ్ పూర్తి చేసిన వెంటనే సినిమాల్లోకి రావాలని నేను నిర్ణయించుకున్నా. అందుకు ఆయన కాస్త అసహనం వ్యక్తంచేశారు. 'నీ ఇష్టానికి వెళ్తున్నావు. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ ఏది వచ్చినా అది నీకు సంబంధించిన విషయం. ఒకవేళ ఫెయిల్ అయితే ఇంటికి రావద్దు' అన్నారు. ఆయన మాటలు నాపై ప్రభావం చూపాయి. మద్రాస్ వచ్చి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో చేరా. గోల్డ్ మెడల్ సాధించా. కాకపోతే అవకాశాలు మాత్రం రాలేదు. వేషాలు వచ్చేంత గ్లామర్ లేనని తెలుసు. అలాంటి సమయంలో తిరిగి ఇంటికి వెళ్లా. 'రావద్దు అన్నాను కదా ఎందుకు వచ్చావు' అని నాన్న కోప్పడ్డారు. బాధగా అనిపించి వెంటనే మద్రాస్ వచ్చేశా. చనిపోదామనుకున్నా.నా ఆత్మీయులందరినీ ఒక్కసారి చూడాలనిపించి.. వాళ్ల ఇళ్లకు వెళ్లి మాట్లాడా. చివరిగా నిర్మాత పుండరీకాక్షయ్య గారి ఆఫీస్కు వెళ్లా. 'మేలుకొలుపు' సినిమాకు సంబంధించి అక్కడ ఏదో గొడవ జరుగుతోంది. ఆఫీస్ రూమ్ నుంచి బయటకు వచ్చిన ఆయన నన్ను చూసి ఏమీ చెప్పకుండా డబ్బింగ్ థియేటర్ కు తీసుకువెళ్లారు. ఒక సీన్ కు నాతో డబ్బింగ్ చెప్పించారు. అది ఆయనకు బాగా నచ్చింది. భలే సమయానికి దొరికావు ప్రసాద్ అన్నారు. రెండో సీన్కు డబ్బింగ్ చెప్పమనగానే.. భోజనం చేసి మూడు నెలలు అయింది. భోజనం పెడితే డబ్బింగ్ చెబుతానన్నా. అవకాశాల్లేక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని చెప్పా. దానికి ఆయన కోప్పడ్డారు. ఇంటికి తీసుకువెళ్లి మంచి భోజనం పెట్టించారు. నాకు ధైర్యం చెప్పారు. అలా నా డబ్బింగ్ ప్రయాణం మొదలైంది. ఎన్నో చిత్రాలకు డబ్బింగ్ చెప్పా. అలా వచ్చిన డబ్బుతో మద్రాస్లో ఇల్లు కట్టా. అక్కడే నాకు దర్శకుడు వంశీతో పరిచయమైంది. అతడి సినిమాలతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నా" అని రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. డబ్బింగ్ ఆర్టిస్టా ప్రయాణం ఆరంభించిన రాజేంద్ర ప్రసాద్ హీరోగా ఎన్నో విభిన్న చిత్రాల్లో నటించారు. తెలుగు చిత్రపరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సహాయ నటుడిగా నటిస్తున్నారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

# తల్లిదండ్రుల విడాకులు

## ..జీవితాలు మారిపోయాయి: స్టార్ హీరో కుమార్తె


**తమ తల్లిదండ్రులు రీనాదత్తా ఆమిరాన్ విడాకులు తమని ఎంతగానో బాధకు గురి చేసిందని ఐరా ఖాన్ తెలిపారు. దీని ప్రభావం వల్ల తన మానసిక ఆరోగ్యం దెబ్బతిందని చెప్పారు.**



తన తండ్రి, బాలీవుడ్ నటుడు ఆమిర్ఖాన్ తల్లి రీనాదత్తా విడిపోవడంపై నటి ఐరా ఖాన్ తాజాగా ఓ ఆంగ్ల వెబ్సైట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. విడాకుల అనంతరం వారి జీవితాలు మారిపోయాయని తెలిపారు. ఆ తర్వాత తాను మానసిక ప్రశాంతత కోల్పోయానని అన్నారు."నా చిన్నతనంలో ఇంట్లో ఎప్పుడూ సందడి వాతావరణం ఉండేది. నా తల్లిదండ్రులు గొడవలు పడిన సందర్భాలు చాలా తక్కువ. కుటుంబసభ్యుల ఎదురుగా వాళ్లెప్పుడూ గొడవలు పడలేదు. సంతోషంగా ఉండేవాళ్లం. వాళ్లు విడాకులు తీసుకున్న సమయంలో అది నాపై ఎలాంటి ప్రభావాన్ని చూపించదనుకున్నా. అది ఒక్కరోజులోనే తీసుకున్న నిర్ణయం కాదని ఆ తర్వాతే తెలిసింది. దానివల్ల వారి జీవితాలు మారిపోవడంతో ఎంతో బాధపడ్డా. మానసికంగా కుంగుబాటుకు గురయ్యా. థెరపిస్ట్ సలహాలు, సూచనలు తీసుకున్నా. ఆ విషయంలో ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదని అర్థం చేసుకున్నా. విడిపోయినప్పటికీ తల్లిదండ్రులిద్దరూ మమ్మల్ని (ఐరా ఖాన్,జునైద్ఖాన్) జాగ్రత్తగా చూసుకుంటూ మాకు ప్రేమను పంచుతున్నారు" అని ఐరా ఖాన్ తెలిపారు.

# చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1858 : భారతీయ వృక్షశాస్త్రవేత్త, జగదీశ్ చంద్ర బోస్ జననం. (మ.1937) (చిత్రంలో)
- 1915 : కన్యాశుల్కం నాటక కర్త, గురజాడ అప్పారావు మరణం. (జ.1862).
- 1900 : నవలా రచయిత, కవి ఆస్కార్ వైల్డ్ మరణం (జ.1854).
- 1945 : సినిమా నేపథ్యగాయకురాలు వాణీ జయరామ్ జననం. (మ,2023)
- 1957 : గాయని శోభారాజు జననం.
- 2012 : భారతదేశ 12వ ప్రధాని ఐ.కె.గుజ్రాల్ మరణం. (జ.1919)
- 1948 : పున్నాగై అరసి బిరుదునందుకున్న కె.ఆర్.విజయ జననం.
- 1835 : ప్రసిద్ధ ప్రపంచ ప్రఖ్యాత అమెరికన్ రచయిత, మానవతావాది మార్క్ ట్వేయిన్ జననం. (మ.1910)



జగదీశ్ చంద్ర బోస్



గురజాడ అప్పారావు



కవి ఆస్కార్ వైల్డ్




వాణీ జయరామ్



శోభారాజు



కె.ఆర్.విజయ




మార్క్ ట్వేయిన్

# తెలుసుకోండి

## నాడు రూ.500తో ముంబాయికి వచ్చి

## రూ.5000 కోట్లకు అధిపతి అయ్యారు



డా.ఆరోకియస్వామి వేలుమణి







థైరోకేర్ టెక్నాలజీస్ లిమిటెడ్

" తమిళనాడులోని కోయంబత్తూర్కు చెందిన **డా.ఆరోకియస్వామి వేలుమణి** నాడు **రూ.500తో ముంబాయికి వచ్చి రూ.5000 కోట్లకు** అధిపతి అయ్యారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పేదరికాన్ని కన్నురెప్పలంత దగ్గరి నుంచి చూసిన వేలుమణి ఎంతో కష్టపడి కెమిస్ట్రిలో డిగ్రీ పట్ట సాధించారు. డిగ్రీ తరువాత జాబ్ కోసం వెళ్తే ఫ్రెషర్ అన్న కారణంతో వరుసగా **15 ఇంటర్వ్యూలలో ఆయనను రిజెక్ట్** చేశారు. అ తరువాత జేబులో రూ.500తో 1982లో ముంబాయి చేరుకొని ఎన్నో ప్రయత్నాల చేసి చివరగా భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ శాస్త్రవేత్తగా చేరారు. అలా 14 సంవత్సరాలు భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ఉద్యోగం చేసిన తరువాత ఇంకా జీవతంలో ఏదో సాధించాలన్న తపనతో అక్కడ ఉద్యోగం వదిలేశారు. **థైరాయిడ్ పరీక్షలను** అందరికి చేరువ చేయాలన్న లక్ష్యంతో 1995లో **థైరోకేర్ టెక్నాలజీస్ లిమిటెడ్** అనే స్టార్టప్ కంపెనీని ప్రారంభించారు. అనతి కాలంలోనే థైరోకేర్ని ఇండియాలో వన్ ఆఫ్ లార్జెస్ట్ డయాగ్నోస్టిక్ చెయిన్గా మార్చి నేడు ఐదు వేల కోట్లకు అధిపతి అయ్యారు. యువతకు ఒక గొప్ప ఆదర్శంగా **డా.ఆరోకియస్వామి వేలుమణి** నిలిచారు. "



# మీ ఫ్రెండ్స్‌లో ఈ 4 లక్షణాలుంటే

## వారిని ఎట్టి పరిస్థితుల్లో దూరం చేసుకోవద్దు



మన లైఫ్లో మంచి ఫ్రెండ్ ఉంటే ఆ లైఫ్ జర్నీ హ్యాపీగా ఉంటుంది. ఆ ఫ్రెండ్స్ నిస్వార్థంగా ఉండాలి. నిజానికీ మంచి ఫ్రెండ్స్ దొరకడం అదృష్టమనే చెప్పాలి. మన జీవితంలోకి ఎంతోమంది వస్తుంటారు వెళ్తుంటారు. మనం వారిని ఫ్రెండ్స్లా ట్రీట్ చేసినప్పటికీ చివరివరకూ వారంతా ఉండలేరు. కొంతమంది మాత్రమే చివరివరకూ తోడుగా ఉంటారు. కొంతమంది ఫ్రెండ్స్ ముసుగులో వచ్చినా.. వారు చేసిన డ్యామేజీ నష్టాలని అనుభవించిన తర్వాతే మనకి అర్థమవుతుంది.ఇలాంటి నకిలీ ఫ్రెండ్స్ ముసుగులో ఉన్నవారిలో నిజమైన ఫ్రెండ్షిప్ని ఎలా కనుక్కోవాలి. వారే నిజంగా మన మంచిని కోరుకుంటున్నారని ఎలా తెలుసుకోవాలో తెలియక తికమకపడుతున్నారా.. ఎక్కువగా ఆలోచించకండి మేము చెప్పే కొన్ని లక్షణాలు వారిలో ఉంటాయి. అవేంటో తెలుసుకోండి.





### వినడం..

మనకి ఏదైనా తప్పు చేసినప్పుడు, ప్రాబ్లమ్ వచ్చినప్పుడు కొంతమంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, నిజమైన ఫ్రెండ్స్ ఎప్పుడూ అలా చేయరు. మనం ఎందుకు అలా చేశామో ఎందుకు చేయాల్సి వచ్చిందో మనం చెప్పేది పూర్తిగా వింటారు. ఆ తర్వాత మన తోడుగా ఉంటారు

### నిజాయితీ..

మీరు ఫ్రెండ్స్ అని నమ్మేవారు మీ దగ్గర నిజాయితీగా ఉంటారు. ఎప్పుడు కూడా మిమ్మల్ని మోసం చేయాలనుకోరు. ఏ విషయంలో అయినా కూడా నిజాలే చెబుతారు. మీ మెప్పు కోసం అబద్ధాలు ఆడరు. మీరు కోప్పడతారని తెలిసినా నిజాలే చెబుతారు. మీరు విన్నా వినకపోయినా ఏ విషయంలో అయినా నిజాలే చెబుతారు.

### స్వార్థం లేకపోవడం.

కొంతమంది ముందు వారి గురించి ఆలోచిస్తారు. కానీ, ఫ్రెండ్షిప్లో స్వార్థం ఉండదు. వారి కోసమే కాదు.. మీ గురించి కూడా ఆలోచిస్తారు. మీకు మంచి జరగాలని కోరుకుంటారు. అంతేకానీ, ఆ పని చేయడం వల్ల వారికి జరుగుతుందని వారి గురించి మాత్రమే ఆలోచించరు. అలా స్వార్థం లేని వారిని మీరు హ్యాపీగా ఫ్రెండ్స్గా లైఫ్లాంగ్ కంటిన్యూ చేయొచ్చు.

### మిమ్మల్ని నమ్ముతారు..

నిజమైన ఫ్రెండ్స్ కూడా ఎప్పుడు మనల్ని ఎదుటివారి ముందు ఎగతాళి చేయరు. ఎవరు నమ్మినా నమ్మకపోయినా వారు మనల్ని నమ్ముతారు. నువ్వు చేయగలవు.. సాధించగలవు అని పక్కనే నిలబడి మనల్ని ఎంకరేజ్ చేస్తారు. అలాంటి వారు మన పక్కనే ఉంటే మనకి ఎక్కడలేని మనపై నమ్మకం వచ్చి ఏదైనా సాధించగలమని ధైర్యం వస్తుంది.

### ఏదీ ఏమైనా..

ఓ రకంగా చెప్పాలంటే స్నేహంలో ఎప్పుడు ఎదుటివారి విషయంలోనే కాదు.. మనం కూడా వీటిని ఫాలో అవ్వాలి. మనం ఏదిస్తే మనకి అదే దొరుకుతుంది. లేదంటే అది మన స్వార్థమవుతుంది. కాబట్టి, మీరు కూడా మీ ఫ్రెండ్స్ విషయంలో నిస్వార్థంగా ఉండాలి. అప్పుడే ఆ స్నేహ మాధుర్యాన్ని ఆస్వాదించగలరు.



